పేరు ప్రతిష్ఠలు దేశ దేశాలు వ్యాపించి రింగు పెట్టేస్తూంది. నాన్ కో ఆపరేషన్ మూవ్మెంటు లాంటిదివచ్చి ఫారన్ క్లాత్ బాయ్‌కట్ చేసినట్లు నాప్రచారం లేకుండా చేసేసూటుంటే ఎక్కడి వార్తలక్కడే, ఎక్కడవ్యాపారాలు అక్కడే బంద్లైపోవల్సిందే! నా ఆధారము చేసుకొనేగాదు ఇప్పటి హిందూ, మహమ్మడన్, మెడ్రాసు మెయిల్, "ప్యాసింజర్" స్వరాజ్య, మై మేగ్జైన్, వినోదిని, చిత్రగుప్త, నైరజాణ మొదలుగాగల పత్రికలు దేశమంతా వ్యాపించి పాఠకులకు వినోదాన్ని కలిపిస్తూన్నవి. నాయీ చరిత్రంతా వింటే మీకు నేనో పోషకుణ్నిలా కనిపిస్తున్నా. కాకపోతే బ్రహ్మ సృష్టికర్తయ్యాడు నేనేమో పోషకుణ్ణయ్యాను. యింత తేడా. నే లేకపోతే యీ కంపెనీలు, ప్రింటింగుప్రెస్సులు దివాళా కంపెనీలు కావలసిందే! మఱికను రెండో దారిలేకుండా రామభజన చేసుకొంటూ ఓమూలకాలుచాచుకొని కూచోవలసిందే! ఇప్పట్లో నాప్రచారానికి అడ్డంటూలేదు. మేన్ మై కమ్ అండ్ మేన్ మై గో, బట్ ఐ గో అన్ ఫర్ ఎవ్వర్ " అని టెన్నిసన్ చెప్పినట్లు నాకు చెలనం లేదు.

కొంతమందికి నన్నుచూస్తేనే భయం. నేను ఏవారంటు అవతారమో యెత్తి పోలీసువారి చేతిలో ప్రవేశించేనంటే, ఎదుటవారికుండ్లు దడదడలాడించానన్నమాటే! యింకా నాప్రభావం చూపించాలంటే నావారంటు అవతారం చూడ్డంతోనే ఏపెరటిదారో చూచుకొని కాళ్ళకు బుద్ధి చెప్పాల్సిందే.

ఇంతెకి కొంతమంది పూర్వీకులకు నేనంటే గిట్టకపోవచ్చును. గిట్టకపోవడమే కాదు అమాంతంగా మ్రింగివేయాలని వుంటుంది. ఎంచేతనంటారా వారంతా పూర్వము నే లేకపోవడాన్ని తాటాకు పత్రాలమీద అలవాటుపడి యున్నందున నేనంటే యిప్పుడు క్రొత్తగావుండవచ్చును రాను రాను వారుకూడా నాసేవచేయక తప్పిందికాదు. నేవుండడాన్ని వారికి కలిగేలాభం యిప్పుడు తెలిసింది. అసలు నాది తెల్లని స్వరూపమండి! క్రమముగా అనేక రంగులను ధరించి అనేక అవతారాలెత్తేను. నేలేకపోతే నాయీచరిత్ర మీకందరకు తెలియపరచలేకపోయేవాణ్ణి! ఆస్వరూపముమీదనే అచ్చువేయించి నాకథను తెలియపర్చా. మీచేతిలోదేనాస్వరూపం. యికనైనా నేనెవరో గ్రహించి నాపేరు చెప్పుకోవాలి.

---

# పిల్లకాంతం

యర్రింశెట్టి సత్యనారాయణమూర్తి

అబ్బబ్బ! ఆడాక్టరు పదవి ఉన్నంతకాలం ఉదయం మొదలు సాయంత్రంవరకు ఊపిరి సలపకుండా ఏదో ఒకపని ఉంటూనే ఉండేది. అఉద్యోగానికి టైమూ, రైయిము లేదనుకుంటాను ఎప్పుడు బస్తే అప్పుడు ఎవరోఒకరు ప్రత్యక్షమై "డాక్టరుగారూ" అనిపిలిచేవారే! అర్థరాత్రియినాసరే విసుగూ విరామంలేకుండా పేషన్ట్లతో అవస్థపడి ఔషధం అందచేయవలసిందే. యింతా

606

చేస్తే పోసీ కష్టానికగ్గా ఫలితం కనబడేది కాదు. ఆ ఆపకకాలంలో యింత యిస్తాంఅదిస్తాం అని అనడమేకాని అకాస్తగంటం గడిచిందంటే మనవైపు చూసేవారే ఉండరు. యిప్పుడో ! వచ్చేవిఏ 30 రూపాయలైనా యీగును స్తాగిరే బాగుంది. కడుపులో నీళ్లు కదలకుండా హాయిగా పదిగంటలకి ఆఫీసుకు పోవడం. టంగున అయిదు కొట్టేసరికల్లా యింటికిజేరుకోవడం యీలోగా మనం ఎక్కడున్నామని అడిగేవారు వాళ్ళేఉండరు. అనీగాకుండా కావలసినంత అవకాశముంటుంది— కొత్తగా కాపురానికొచ్చిన భార్యతో కులాసగా కాలం గడపడానికి ! ………." అని అంటూ ఆవేళ ఆదివారం అవటంవల్ల ఆరుగంటలకే టిఫిన్ తీసుకొని, నా రూమ్‌లో లైటువెలిగించి, నాకుర్చీమీద ఆసీనుడయ్యాను. యిక నాహృదయభావాన్ని అరికట్టి ముందుకు వెళ్లనీయకుండా అప్పుడే పోస్టుమేన్ వచ్చి రెండుమెయిళ్లటపా యిచ్చివెళ్ళాడు అందులో ఒకటి, మామయ్యదగ్గరనుంచి వచ్చిన ఉత్తరం —రెండవది, వినోదినిసంపాదక మహాశయునివద్దనుంచి - మూడవది, కాకినాడ నుంచి వచ్చిన ' నెరజాణ ' మాసపత్రిక. వెంటనే వినోదిని సంపాదకుని ఉత్తరముతీసి చదవడము మొదలుపెట్టేను. అందులో "మీరు యిదివరలో పంపిన "నెరజాణ" మాసపత్రిక. వెంటనే వినోదినీ సంపాకుని ఉత్తరంతీసి చదవడం మొదలుపెటేను. అందులో "మీరు యిదివరలో పంపిన "నియంత చతుష్టయం' అనే వ్యాసరాడమునకు పారితోషికంగా రెండురూపాయలు మణియార్డరు ద్వారాపంపితిమి గాన యింకముందు ఏదైనా నవ్వులుపుట్టించి వ్రాయాలని సంకల్పించుకుంటూ, నెరజాణ పత్రిక విప్పినగాసేపు, నేను వ్రాసిన వ్యాసం ఉందోలేదోయని ఆతృతతో ఇంతలో మాకాంతం ఇంట్లోపనులు ముగించుకొని ముస్తాబై తమలపాకుల యీనెలు తీసుకుంటూ నాగదిలోనికి ప్రవేశించి. నా వెనుకాతలే వచ్చి నిలవబడింది. ఇంతవరకూ పత్రికలో నిమగ్నమైన నాదృష్టి నాప్రేయసి మీదికి మరలింది మా కాంత, అంటే మరెవరోకాదులెండి మా మేనమామ కూతురే ! అంతగ్గరసంబంధం కనుక నే ఆమె నన్నెలాగైనా అనుపు ఆజ్ఞాలోబెట్టి చలాయించాలని చూస్తూ యుండేది అందుచేత ఆమెను ఏదో విధంగా వ్రెత్తించి ఉడికించడమంటే నాకుసరదా.

"కాంతం ! నీవెప్పుడైనా నెరజాణ చూచేవా? అన్నానుస్మిమందహాసమిళితమైన అదోరకపు దృక్కులు ప్రసరిస్తూ ఆమాట అనేసరికి ఆమె దమ్మిడీఅంతముఖం చేసుకొని, "అవునవును మీ సంగతలంతా బోధపడిందిలెండి" అన్నది కోపాన్ని కనబరుస్తూ

"అయితే నేనేమిచేసేను చెప్పరాదు?"

'యిక నానోటితో చెప్పటంఎందుకూ? ఏమి చేస్తువుంనది మీకేతెలుసు'

"ఏమిచేసేనో తెలిస్తే నిన్నడగడమెందుకూ"

"అబ్బ ! ఎంత నంగనాచితనమండీ. మొన్న మీస్నేహితులతో అంటూవున్నారుగా సుసీల దగ్గరనుంచి రెండుమూడు నెలలనుంచి ఏమీరావడములేదని. యింక రెండుమూడు రోజుల్లో నెరజాణ వస్తుందని. యీవేళ వచ్చినట్టుంది అందుకనే నెరజాణను చూశావా? అని అంతధైర్యం

607

గా అనుగుతుంనావు. యింకేం? మీవ్యవహారం బాగానే ఉంది. శ్రీకృష్ణునులాగ ఎవితెమందిని ఏలుకుంటారు. నేనురాకముందు ఎంతమందితో ఏలాగు గడిపేరో నాకు తెలవనే తెలవదు. పోనీ వచ్చినతరువాత అయినా మానరుకాదు ?" అంటూ అసూయ పూరితమైన నయనములతో రౌద్రరసాన్ని వెలిగ్రక్కుతూ, ఆ తెచ్చిన తమలపాకులు టేబిలుమీదకి విసిరేసి ముఖంత్రిప్పుకుని అటంతా చిత్రించు దిరి నిలబడి. మా కాంతం సంగతంతా బాగాను తెలుసుకోనబట్టి ఇక సుతిమించితే కథచెడుతుందని గ్రహించి, కుర్చీమీదనుంచిలేచి మెల్లగా సమీపించి ఆమె రెండుచేతులు పట్టుకొని నాదగ్గరవాలాక్కుని, "ఓసి పిచ్చిదాన ! నీయంత అమాయకురాలు యీ ప్రపంచములో మరొకరు ఉండరనుకుంటా. నెరజాణ అంటే ఏమిటనుకున్నావు? యిదిగో యిలాగూడు యిదొక మాసపత్రిక. దీనికే పత్రికలకు వ్యాసాలు వ్రాసిపంపుతుంటాను. యిందులో నేను వ్రాసిన వ్యాసముంది........." అన్నాను నేను వ్రాసిన వ్యాసం ఉండనేసరికి ఆమె గబాలున నాచేతిలో పత్రిక లాక్కుని చదవడం ప్రారంభించింది. ఊఁ ! ఏలాగైతేనేం వ్యాసాలువ్రాయడం నేర్చారు. యింక ఉన్నవి లేనివి నాలుగు కల్పించి యింట్లో గుట్టంతా బైట పెట్టడానికి" అన్నది కాంతం

"అయితే మరి యిప్పుడు వ్రాస్తున్న కథల్లో మువ్వాలిక మూడువంతులు యింట్లో మొగుడు పెళ్ళాంమధ్య జరిగే ప్రణయకలహాల అనుభవాన్నే సోదాహరణంగా వ్రాస్తున్నవే కదూ? ప్రతి గృహంలోనూ జరిగే సంగతులైయినప్పటికీ చాకచక్యముతో వ్రాసి ఆంధ్రలోకానికి అందజేయడంలోనే ఉంది కథకునిగొప్పతనమంతా"

"చాలేద్దూ హ. ఎంతచమత్కారంగా జవాబిచ్చారు అర్ధరాత్రివరకూ నిద్రమానుకొని ఆరోగ్యం చెడగొట్టుకొంటూ అర్ధాంగితో మాటాడానికైనా తీరుబడి లేకుండా వస్తాలకొద్ది కాగితాలు దండుగబెట్టి ఆ వ్రాసిన వ్యాసాలు పంపడానికి పోస్టుఖర్చులు భరిస్తూ పోనిపంపించమనుకు ఏమైయినా ఫలితముంటే కదూ ! డబ్బు ! దనకేమా ! వుచితముగా వచ్చేటప్పుడు వాళ్ళకేంగావాలి. యింతా చేస్తే యిప్పుడు ప్రచురింపబడుతున్న కథలో మూడువంతులు వ్యభిచారం, ఆదర్శం లేకుండానే ఉంటూ ఉన్నాయి. కథ వ్రాస్తే ఏదో ఒక నీతిని బోధిస్తూ ఉండాలి అంతేంకాని ఎంత సేపూ ప్రేమించడం, ముద్దుపెట్టుకోవడం... ..."

"అబ్బా! అలాగేం? అయితే అందరి వ్యాసాలూ ఆలాగే ఉంటాయేం? నీవెప్పుడైనా మునిమాణిక్యంవారి కాంతం కథలు చదివి చూశావా? ఎంత ఆదర్శప్రాయంగా ఉంటాయో. అవన్నీ సంసార సంబంధమైయినవే"

"ఓహో ! అదా సంగతి. వారి కాంతంలాగే నన్నుకూడా పైకి తెద్దామనా మీ ఉద్దేశం? సరే బోధపడింది"

"అబ్బే ! వారి కాంతానికి నీకూ అన్ని విషయాలలోనూ హస్తిమశకాంతరం భేదముంటుంది. ఆమె పాతికేండ్లకు పైబడిన పడతి అయిదారుగురు బిడ్డలతల్లి. మాట విసుపులో మహాగడసరి—సంసార సౌఖ్యానుభవం ఎరిగిన సౌందర్యరాశి ఆ అర్ధచంద్రాకృతమైన కనుబొమ్మలతో అనుగ్రహించిన బర్మామిడి—నవ్వుతే నొక్కు

608

...నపడే చెక్కిళ్లు—అదబ్బపంఢులాంటి శరీరచ్ఛాయ—ఆ వంకు వంకులజుట్టు—ఆసున్నితమైన నడుమూ—ఆ ........."

"అబ్బబ్బ, యిక చాలించండి. పరాయిస్త్రీని అలాగ్గా పొగడడం ఎవరైనావింటే నవ్విపోతారు........"

"యిఖనీవో—మొన్న మొన్ననే మొగ్గవిడిచిన పుష్పానివి ప్రాపంచిక కష్టసుఖాలెరుగని పడుచువి. సంసార సామ్రాజ్యాన్ని చక్కగా చవిచూడని అమాయిక అబలవు. ఆచామన చాయ శరీరం—లేత తమలపాకులకంటే కూడ మృదులంగా వున్న ఆనున్నని చెక్కిళ్ళు—నున్నటి విశాల ఫాలభాగాన్ని ముద్దుపెట్టుకుంటూన్న అతుమ్మెద రెక్కలాంటి ముంగురులు—మబ్బుచాట్నుంచి మెరుపులు తొంగి తొంగి చూస్తోన్నట్లు ఆజుట్టు చాట్నుంచి కనబడుతోన్న పొళ్ళ లోళక్కులు—చంద్రుని చుట్టూ నక్షత్రాలున్నట్లు ఆమెడలో వ్రేలాడుతూన్న శంఖాలతావలం—గున్నమామిడి చెట్టునుబోలు ........."

"యికనైనా చాలించండి మీపాండిత్యప్రాగల్భ్యం. కవీశ్వరులకుండే లక్షణాలే యివి—ఏదైయినా వర్ణన ప్రారంభించేరంటే, పెద్దాపురం ...ంతాడులాగు పెంచివేయడమే, దానికిక అంతూ దరీ ఉండదు అవసర్లలో ఉండే సహిమేమిటో గాని........"

"అనా వును యిఖముందు నీవుకూడా వ్యాసావ్రాయడానికి సిద్ధపడతావే అప్పుడు నీవ్యాసరచనా చాతుర్యం చూస్తానుగా. కబుర్లు చెప్పడం... కాగితంమీద కలంపెట్టి రెండు పంక్తులు వ్రాసే సరికి బోధపడుతుంది. కథకు కష్టాలు యితరులకు ఏమి తెలుసు?"

"ఒస్! కథ వ్రాయడంకూడ కష్టతరమైన కార్యమే కాబోలు. ఏవో అకథలు ఈకథలు నాలుగు చదివి ఒక కథకూర్చడమే కదూ. అందులోనూ మావంటి యువతులు ఏ తప్పొప్పులు వ్రాసినా తప్పకుండా స్వీకరిస్తారు. మాలోనున్న గౌరవమే అది."

"అది సరేగాని, కాంతం యీవేళకీ వుపన్యాసం కట్టిపెట్టి యిఖముందు నేను వ్రాయబోయే కథల్లో నీపేరు ఏమని పెట్టమంటావ్"

"యిఖందుకు వేరే పెట్టేదేముంది? యివరకే పెట్టావుగా కాంతమని"

"అదికాదు. కాంతమని వ్రాస్తే పాఠకమహాశయులు మునిమాణిక్యంగారి కాంతమేమో అని పొరపాటు పడతారేమో అనుమానం. అందేత నీపేరు 'జూనియర్ కాంతం' అనిగాని "యిమిటేషన్ కాంతం' అనిగాని "పిల్లకాంతం" అని గాని పెడితే బాగుంటుందని నానమ్మకం."

"అనండి ! అనండి ! మీకేవిధంగా తోస్తే ఆవిధంగా అనండి ! మీవ్యాసాలకోసమని మా తల్లి దండ్రిలు పెట్టినపేరు మీకిష్టమొచ్చినట్లు మార్చివేయడమే ప్రయోజకత్వముకాబోలు ......" అంటూ చురచుర చూస్తూ నిలబడింది

"అదుగో వచ్చిందికోపం ? యీమాత్రానికే యింత ఉడుకుమోతుతనమెందుకు?" అంటూ ఆమెను దగ్గరిసా లాక్కొని గట్టిగా తన వక్షాని కదుముకొని, నీలాలకసము దాయను సవిరుస్తూ, ఆమెకళ్ళమీద, కపోలములమీద ముద్దుపెట్టెను— వెంటనే మాకాంతం నన్ను విడిలించుకొని గిర్రు

వత్తిరిగి, దీపం ఆర్పివేసి మంచమీాద మేనువాల్చింది అసలే అల్లరిఘటం యిక చేసేదేముంది ఆచీకటింట్లో ! కనుక యికముందు వ్రాయబోయే కథలకుయిది ఉపోద్ఘాతంగా భావించి యింతటితో విరమిస్తా ! ముసిమాణిక్యాం వారికిమ మాపణములతో॥ శలవు !!!

---

# దుఃఖమయవైవాహిక జీవితం

జనస్వామి కోదండ రామశాస్త్రి.

ఆనాటి సాయంకాలము నాలుగుగంటలకు కొంచెము తీరికచేసుకుని కృష్ణానదిఒడ్డుకు షికారుకెళుతున్నా. శర్మ తలవంచుకుని ఏదో విచారిస్తూ పైనుంచి వస్తున్నాడు. శర్మ ముఖంలోని కళాకాంతులు తగ్గినాయి. వాడినేత్రములు దీనంగావున్నాయి. శర్మకసలు విచారమంటేనే తెలయనొప్పి. విచారించవలసొచ్చినా విచారించడు. వాడిపెదవులమీాద యెప్పుడూ నవ్వు తాండవిస్తూవుంటుంది. మాఫ్రెండ్సు (గ్రూపులో కల్లా వాడే పట్టి జోలావాడు. వాడు ఎప్పుడూ నవ్వుతూండడమే గాకుండా, ఎదుటనున్న వాళ్ళనికూడా నవ్వేటట్లు మాటలుచెప్తుతాడు. అల్లాంటి సరదాపురుషుడగు శర్మ ముఖవర్చస్సు ఆనాడు చూసేసరికి నాకు ఆశ్చర్యము కలిగింది. వాడు విచారించవలసిన కారణాలు వున్నాయని తెల్సినప్పటికీ, అల్లాంటి అల్లిబాల్లి కారణాలకు అట్టే విచారించేవాడు గాదనుకున్నాను. శర్మా, నేనూ ఎదురయ్యాము. "హలో ! గుడ్ యీావినిగ్" అన్నాను విగతాళిగా. దానికి వాడిదగ్గఱనుంచి జవాబేమీా రాలేదు. ఎప్పుడు అల్లామాట్లాడినా, నవ్వుతూ గంటసేపు భా ఖా ఖా నీ కొట్టే శర్మగాడ్కి ఏవిధమైన విచారము పీక్కుతింటోందా అని నిదానముగా "ఏరా! యివ్వాళ్ళ యిలావున్నావ్ ! మీాముసలి తల్లిదండ్రుల్లో ఎవరైనా పరలోకయాత్ర సాగించారా యేం?" అన్నాను.

"ఛా ! లేదురా. ఈ అవస్థలకుతోడు, ఆపని కూడా జరిగితే, యీావిశాల విశ్వంలో 'తిన్నావా? తినలేదా?' అని కనుక్కునేవాళ్లుగూడా వుండరు. ఆముసలి తల్లి యింతనుండి, వేళకింత నా మొహాన పడవేస్తున్నారు కాబట్టి, యింత మాత్రముగానైనా నీకంటికి కనబడగలిగినాను. లేకపోతే నామరణవార్త నీవు యీపాటికే వినేవాడివి..." యిహ మాట్లాడలేక పోయాడు. కంఠము రుద్ధమైంది. నేత్రములంబడి నీటికణములు జల జల మని రాలాయి. వాడి విచారానికి కారణాలు, వాడి మాటల్నిబట్టి తెల్సుకున్నాను నా జేబుగుడ్డతో, వాడిబుగ్గలమీాదుగా ప్రవహిస్తూన్న కన్నీటిధారలను తుడిచివేస్తూ "కొంచెముసేపు అల్లాకృష్ణానదివేపుకు వెళ్ళివద్దాంరా. నీమనస్సుకు కొంచెమైనా శాంతి కలుగుతుంది. ఇప్పుడు బాస్‌లో ఏమిదాచిపెట్టావ్ "

610